ఎస్‌పీఓల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

సిటీబ్యూరో, జనవరి 7(నమస్తే తెలంగాణ): నగర పోలీస్ కమిషనరేట్‌లో 191 మంది ప్రత్యేక పోలీస్ అధికారులుగా (ఎస్‌పీఓ) తాత్కాలిక పద్ధతిలో నియమిస్తున్నట్లు కార్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మాజీ సైనికులు, మాజీ పారామిలిటరీ బలగాలు, రిటైర్డు పోలీసు సిబ్బంది నుంచి మాత్రమే ఈ దరఖాస్తులు స్వీకరిస్తామని వెల్లడించారు. మాజీ సైనికుల వయస్సుల 01-01-2025 నాటికి 58 ఏండ్ల కంటే తక్కువగా ఉండాలి, మాజీ పారామిలిటరీ, రిటైర్డు పోలీసు సిబ్బంది రెండేండ్లలోపు సర్వీస్ నుంచి ఉద్యోగ విరమణ పొందిన వారై ఉండాలి, గరిష్ట వయో పరిమితి 61 ఏండ్లు అని పేర్కొన్నారు. నెలకు రూ.26వేలు గౌరవ వేతనం ఇస్తామని, సెలవులకు అర్హత లేదని, వేతనం చెల్లింపు లేకుండా అవసరమైతే సెలవులు మంజూరు చేస్తారని వివరించారు. అర్హులైన ఆసక్తి కల్గిన అభ్యర్థులు పేట్ల బురుజులోని సిటీ ఆర్మ్‌డ్‌ఫోర్స్(కార్) హెడ్ ఆఫీస్‌లో ఈనెల 25వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

IN THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE CUM PRINCIPAL FAMILY COURT, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT KUKATPALLY, STATE OF TELANGANA
O.S No. 91 of 2024

Between:
Cheekati Anjaneyulu, S/o. Parasuramulu, & 3 others. ...Plaintiffs
AND
1. MRO, Kukatpally, Kukatpally mandal, Medchal-Malkajgiri District, Telangana State.
2.All Concerned ....Defendants
To,
ALL CONCERNED

This is to inform you that Mr. Cheekati Anjaneyulu, S/o. Parasuramulu, R/o. H.No.10, Picket Castle, Picket, Secunderabad, Telangana State-26, & 3 others have filed above Suit No. 91/2024, for declaration of legal heirs for property bearing plot No. 7, in survey No. 163 part, admeasuring 500 square yards, situated at Hydernagar village, Kukatpally municipality and Bala Nagar mandal, Ranga Reddy district, presently Kukatpally mandal, under GHMC Kukatpally Circle, Medchal-Malkajgiri District, Telangana State. All concerned are figuring as respondent No. 2 in the above suit. The Hon'ble court vide its order dated: 16/12/2024, directed paper publication to be carried out in respect of **All Concerned** and posted the above suit to 21/01/2025, for appearance in person or through an advocate, to **All Concerned** who are having any objections or claims in the said property, failing which the Hon'ble court will proceed with the matter and pass appropriate orders. Hence this notice.

(This paper publication is carried out as per the orders of the Hon'ble III Additional District Judge Cum Principal Family Court, Medchal- Malkajgiri District, at Kukatpally, State of Telangana, dt: 16/12/2024).

CH. HARI GOVINDA KHORANA REDDY
S. RADHA MADHAVA RAO
Advocates.
Office: 8-3-214/28, Srinivasa Nagar Colony
Hyderabad - 500 038, T.S.
Mobile: 98494 27882, 8008789008
E-mail: khorana.reddy@gmail.com

ట్రావెల్ బస్సులపై ఆర్టీఏ కొరడా

సిటీబ్యూరో, జనవరి 7 (నమస్తే తెలంగాణ): ట్రావెల్ బస్సులపై ఆర్టీఏ అధికారుల తనిఖీలు కొనసాగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ట్రావెల్స్‌పై అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ట్రావెల్ బస్సులు విరివిగా రాకపోకలు సాగిస్తున్నాయి. ఇందులో కొన్ని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నట్లు అధికారుల దృష్టికి రావడంతో వాహనాల తనిఖీని ముమ్మరం చేశారు. మంగళవారం 7 బస్సులపై కేసులు నమోదు చేశారు. ప్రతీ ట్రావెల్ బస్సులో ఇద్దరు డ్రైవర్లు, ఫైర్ సేఫ్టీ, ఎమర్జెన్సీ ద్వారాలు తప్పనిసరిగా ఉండాల్సి ఉంటుంది. ప్రయాణికుల భద్రతను గాలికొదిలేసే ట్రావెల్స్‌పై కఠిన చర్యలు ఉంటాయని అధికారులు తెలిపారు. త్వరగా వెళ్లాలనే ఉద్దేశంతో చాలా మంది టాక్సీప్లేట్ లేని వాహనాల్లో ప్రయాణాలు చేస్తున్నారని.. అలా చేయడం వల్ల ఏదైనా ప్రమాదం సంభవిస్తే ప్రభుత్వపరంగా సాయం అందదని చెప్పారు. హైదరాబాద్ నుంచి కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్, ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ జిల్లాలకు ట్రావెల్స్ నడుస్తుంటాయని, ప్రయాణికుల వివరాల లిస్ట్ తోపాటు మండే స్వభావం కలిగిన పదార్థాలను క్యారీ చేయకుండా చూడాలని, ఇద్దరు డ్రైవర్లులేని ట్రావెల్స్‌పై కేసులు నమోదు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో చిరువ్యాపారి మృతి

మల్కాజిగిరి, జనవరి 7: విద్యుదాఘాతంతో ఓ పానీ పూరి బండి యజమాని మృతి చెందిన సంఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం.. పటేల్‌నగర్ చింతలబస్తీకి చెందిన ఆంజనేయులు (40) వెంకటేశ్వరనగర్ వద్ద పానీ పూరి బండి నడిపిస్తున్నాడు. సోమవారం రాత్రి వ్యాపారం తర్వాత బండికి తాళంవేసి ఇంటికి వెళ్లాడు. బండి లోపల సెల్‌ఫోన్ మర్చిపోవడంతో అర్ధరాత్రి మరోసారి బండి వద్దకు వచ్చి తాళం తీశాడు. బండికి ఉన్న విద్యుత్ తీగ ఆంజనేయులుకు తగిలి కిందపడి పోయాడు. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం దగ్గరలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. డాక్టర్లు అతడిని పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు.

బుద్ధభవన్‌లో హైడ్రా పోలీస్‌స్టేషన్

ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

సిటీబ్యూరో, జనవరి 7(నమస్తే తెలంగాణ): హైడ్రా పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేస్తూ మంగళవారం తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బుద్ధభవన్‌లోని బి-బ్లాక్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. చెరువుల ఆక్రమణలు, ప్రభుత్వ స్థలాలు, పార్కులు, నాలాల సంరక్షణకు హైడ్రాను ఏర్పాటు చేసిన ప్రభుత్వం ప్రస్తుతం పీఎస్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. హైడ్రాకు సంబంధించిన ఫిర్యాదులపై కేసులు నమోదు చేయాలంటే మూడు కమిషనరేట్ల పరిధిలో, వివిధ పోలీస్‌స్టేషన్లలో కొంత ఇబ్బంది తలెత్తుతున్న నేపథ్యంలో హైడ్రాకు ప్రత్యేకంగా పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయాలంటూ కమిషనర్ రంగనాథ్ ప్రభుత్వానికి విన్నవించారు. ఈ నేపథ్యంలో గత జూలై నుంచి హైడ్రా కార్యకలాపాలు, తర్వాత జరిగిన పరిణామాల కారణంగా హైడ్రాకు ప్రత్యేక పోలీస్‌స్టేషన్ ఉండాలంటూ నిర్ణయించిన ప్రభుత్వ హోమ్ శాఖ ఈ ఉత్తర్వులు జారీ చేసింది. పోలీస్ స్టేషన్‌కు ఒక ఏసీపీ అధికారి స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌గా ఉంటారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. హైడ్రాకు వచ్చే ఫిర్యాదులకు సంబంధించి ఇకపై హైడ్రా కమిషనర్ సూచనల మేరకు ఈ పోలీస్ స్టేషన్ పరిధిలోనే ఎఫ్ఐఆర్ నమోదు చేసే అధికారం కలిగి ఉంటారు.

త్వరలో బతుకమ్మకుంట పునరుద్ధరణ

హైడ్రాకు అనుకూలంగా హైకోర్టు తీర్పు: కమిషనర్ రంగనాథ్

హైడ్రా తరపున వాదించిన న్యాయవాదులను, సంబంధిత పత్రాలు అందించిన రెవెన్యూ, ఇరిగేషన్, సర్వేయర్‌లను సన్మానించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

సిటీబ్యూరో, జనవరి 7(నమస్తే తెలంగాణ): అంబర్‌పేటలోని బతుకమ్మకుంట పునరుద్ధరణపై హైడ్రాకు అనుకూలంగా మంగళవారం తన తుది తీర్పులో బతుకమ్మకుంటగానే గుర్తిస్తూ హైకోర్టు తీర్పునిచ్చిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. బతుకమ్మకుంట తమదంటూ ఎడ్ల సుధాకర్‌రెడ్డి అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసిన హైకోర్టు కుంట పునరుద్ధరణలో హైడ్రా చర్యలు సక్రమమేనంటూ తీర్పునిచ్చిందని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే బతుకమ్మకుంటకు పూర్వవైభవం తీసుకొస్తామని, 1962-63 లెక్కల ప్రకారం మొత్తం 14.06 ఎకరాల విస్తీర్ణంలో బతుకమ్మకుంట ఉందని, బఫర్‌జోన్‌తో కలిపి మొత్తం వైశాల్యం 16.13 ఎకరాల విస్తీర్ణంగా తేల్చారని రంగనాథ్ తెలిపారు. ప్రస్తుతం మిగిలి ఉన్న 5.15ఎకరాల భూమిలోనే బతుకమ్మకుంటను పునరుద్ధరిస్తామని రంగనాథ్ పేర్కొన్నారు.

ఆక్రమణల ఫిర్యాదులపై హైడ్రా కమిషనర్ పర్యటన

జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్-52లోని నందగిరి హిల్స్ హుడా లేఅవుట్‌లో ప్రభుత్వ స్థలం, పార్కులు, గురుబ్రహ్మనగర్ బస్తీ ప్రాంతాల్లో డబుల్‌బెడ్రూంలు నిర్మించేందుకు కేటాయించిన స్థల ఆక్రమణల ఫిర్యాదులపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళవారం ఆయా ప్రాంతాల్లో పర్యటించారు.

మార్చి నెలాఖరుకు డీపీఆర్‌లు పూర్తి చేయాలి

మెట్రో, హెచ్ఎండీఏ శాఖలపై సీఎం రేవంత్ సమీక్ష

సిటీబ్యూరో, జనవరి 7(నమస్తే తెలంగాణ): ఫ్యూచర్ సిటీ, శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రో మార్గాలకు డీపీఆర్‌లను మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలని హెచ్ఎండీఏ, మెట్రో అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం నగరంలోని మెట్రో విస్తరణ, రేడియల్ రోడ్ల నిర్మాణాలు, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో విస్తరణ, జేబీఎస్ నుంచి శామీర్‌పేట్, ప్యారడైజ్ నుంచి మేడ్చల్ మెట్రో మార్గాల్లో వెంటనే భూసేకరణ పూర్తి చేయాలన్నారు. ఎలివేటెడ్ కారిడార్ల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఎలైన్‌మెంట్ రూపొందించే క్రమంలో సమగ్ర పరిశీలన చేయాలని, ముఖ్యంగా మేడ్చల్ మార్గంలో మూడు ఫ్లైఓవర్లను దృష్టిలో పెట్టుకుని మెట్రో లైన్ నిర్మించాలన్నారు. అదేవిధంగా శామీర్‌పేట్, మేడ్చల్ మార్గాల్లో మెట్రో ప్రారంభమయ్యే చోట భారీ జంక్షన్లను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఇప్పటికే రీజినల్ రింగు రోడ్డును అనుసంధానం చేసేలా రేడియల్ రోడ్ల నిర్మాణ పనులను ఇకపై హెచ్‌జీసీఎల్ ఆధ్వర్యంలో చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్, మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తదితరులతో ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు.

ఉద్యోగ సంఘాల డైరీల ఆవిష్కరణ

సిటీబ్యూరో, జనవరి 7(నమస్తే తెలంగాణ): జలమండలి ఇంజినీర్స్ అసోసియేషన్, టీజీవో, టీఎన్జీవో, ఫైనాన్స్ వింగ్ డైరీ, టేబుల్ క్యాలెండర్లను ఎండీ అశోక్‌రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈడీ మయాంక్ మిట్టల్, ఈఎన్సీ రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్‌కుమార్, డైరెక్టర్లు స్వామి, అమరేందర్ రెడ్డి, సుదర్శన్, టీవీ శ్రీధర్, జేఈఏ అధ్యక్షుడు రాజశేఖర్, టీజీవో జలమండలి శాఖ అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ ఖాదర్, జనరల్ సెక్రటరీ చంద్రజ్యోతి, టీఎన్జీవో జలమండలి శాఖ అధ్యక్షుడు మహేశ్‌కుమార్, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

నాటి వేగం.. నేడు ఏదీ?

నగరం నలుమూలలా సూపర్ స్పెషాలిటీ దవాఖానాలు ఉండాలన్న సదుద్దేశంతో కేసీఆర్ హయాంలో శంకుస్థాపన జరిగి పనులు వడివడిగా సాగాయి. కానీ ఏడాది నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బాగా నెమ్మదించాయి. ఈ నేపథ్యంలోనే ఆల్వాల్ వద్ద నెమ్మదిగా సాగుతున్న దవాఖానా నిర్మాణం

లగచర్ల రైతులపై కేసు.. ముగిసిన వాదనలు

నేడు సురేశ్ బెయిల్ పిటిషన్‌పై తీర్పు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, జనవరి 7(నమస్తే తెలంగాణ): వికారాబాద్ జిల్లాకు చెందిన కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గ్రామానికి చెందిన రైతులపై నమోదైన కేసులో రెండో నిందితుడిగా కొనసాగుతున్న సురేశ్ తరపున దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై మంగళవారం వాదనలు ముగిశాయి. నిందితుడి తరపున సీనియర్ న్యాయవాది ఏకాంబరం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయాలని ఇంచార్జీ ఏసీబీ కోర్టును కోరారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ దుర్గాజీ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో నిందితుడు లగచర్ల ప్రాంతానికి వెళితే ప్రజలను రెచ్చగొట్టే అవకాశముందని జడ్జీ వాదించగా.. న్యాయవాది బదులిస్తూ.. లగచర్ల గ్రామ పరిసర ప్రాంతాలతోపాటు వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ నియోజకవర్గంలోని ఏ ప్రాంతానికైనా వెల్లకుండా ఉండేలా నిందితుడిని అదుపు చేసే బాధ్యత తాను తీసుకుంటానని కోర్టుకు హామీ ఇచ్చారు. సుమారు 48 రోజులుగా రిమాండ్ ఖైదీగా చంచల్‌గూడ జైలులో కొనసాగుతున్నాడని, కోర్టు విధించే షరతులకనుగుణంగా మసలుకునేందుకు నిందితుడు కట్టుబడి ఉంటాడని తెలిపారు. రెండోసారి కూడా సోమవారం నాటితో పోలీసు కస్టడీ ముగిసిందని, కస్టడీ సమయంలో విచారణాధికారికి పూర్తిస్థాయిలో సహకరించాడని స్పష్టం చేశారు. భవిష్యత్తులోనూ విచారణకు సహకరిస్తాడని తెలిపారు.

యువకుడి నిజాయితీ..

దొరికిన సెల్‌ఫోన్.. పోలీసులకు అప్పగింత

జవహర్‌నగర్, జనవరి 7: జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని రద్దీగా ఉండే మార్కెట్ రోడ్డులో గుర్తు తెలియని వ్యక్తులు సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నారు. అటుగా వెళ్తున్న లక్ష్మీ నర్సింహ కాలనీకి చెందిన రావిల వంశి అనే యువకుడికి ఆ సెల్‌ఫోన్ దొరికింది. అయితే అతను ఆ ఫోన్‌ను తీసుకొని వెంటనే జవహర్‌నగర్ పోలీసులకు అప్పగించి నిజాయితీని చాటుకున్నాడు. వీవో కంపెనీకి చెందిన ఆ సెల్‌ఫోన్ ధర రూ.20వేల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు. సెల్‌ఫోన్‌ను పోలీసులకు అప్పగించడంతో యువకుడు వంశీని పోలీసులు, జవహర్‌నగర్ ప్రజలు అభినందించారు. సెల్‌ఫోన్ పోగొట్టుకున్నవారు జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

సెల్‌ఫోన్‌ను పోలీసులకు అప్పగిస్తున్న రావి లంశి

జైళ్ల శాఖ క్యాలెండర్ ఆవిష్కరణ

సైదాబాద్, జనవరి 7: తెలంగాణ రాష్ట్ర జైళ్లశాఖ రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జైళ్లశాఖ డీజీ సౌమ్యా మిశ్రా, జైళ్లశాఖ ఐజీ వై.రాజేశ్, ఎన్.మురళీబాబు, హైదరాబాద్ రేంజ్ డీఐజీ శ్రీనివాస్, వరంగల్ రేంజ్ డీఐజీ ఎం. సంపత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులపై అసభ్య ప్రవర్తన.. హెచ్ఎంపై కేసు

చర్లపల్లి, జనవరి 7: ప్రైవేట్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులపై లైంగికదాడికి పాల్పడుతున్న ఓ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై కేసు నమోదైన సంఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. కాప్రా సర్కిల్ పరిధిలోని ఏఎస్‌రావునగర్‌లో ఉండే ఓ ప్రైవేట్ పాఠశాలకు చెందిన విద్యార్థినులు గత కొంత కాలంగా పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు ఇష్టానుసారంగా చేతులు వెయ్యడంతో విసిగిపోయిన విద్యార్థినులు ఇంట్లో చెప్పారు. దీంతో స్కూల్‌కు వచ్చి ప్రధానోపాధ్యాయుడిపై ఆరోపణలు చేస్తూ కుషాయిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అన్నం తినేలోపు అనంతలోకాలకు..

నీటి సంపులో పడి రెండేండ్ల బాలుడు మృతి

శామీర్‌పేట, జనవరి 7: అన్నం తిన్నాక పాలిద్దామనుకున్న ఆ తల్లికి కన్నీళ్లే మిగిలాయి. కాళ్లు కడుక్కుందామని తీసిన నీటి సంపులో పడి బాలుడు మృత్యువాతపడ్డాడు. ఈ ఘటన జీనోమ్ వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకున్నది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. బీహార్‌కు చెందిన మహాన్ మండల్‌కు భార్య, ఒక కూతురు, ముగ్గురు కుమారులు ఉన్నారు. వారిలో చిన్న కుమారుడు ఆర్యన్‌కుమార్(2). వీరు లాల్‌గడి మలక్‌పేట గ్రామంలో కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నారు. మంగళవారం కూలీ పని కోసం వెళ్లి తినడానికి ఇంటికి వచ్చిన తల్లిదండ్రులు కాళ్లుచేతులు కడుక్కునేందుకు ఇంటి వద్ద ఉన్న సంపు మూత తీసి మర్చిపోయారు. దీంతో ఆడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు ఆ నీటి సంపులో పడిపోయాడు. భోజనం ముగించుకుని బాలుడికి పాలిద్దామని చూడగా కనిపించలేదు. పరిసర ప్రాంతాలను వెతికి చూడగా నీటి సంపులో కనిపించాడు. వెంటనే సంపులో నుంచి వెలికి తీసి ఆస్పత్రికి తరలించారు. అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించడంతో బాధిత కుటుంబీకులు శోకసంద్రంలో మునిగిపోయారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మహిళ హత్య

మణికొండ, జనవరి 7: ఇంట్లో ఒంటరిగా ఉన్న ఓ మహిళ హత్యకు గురైన సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్‌లో పరిధిలో మంగళవారం చోటుచేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తెలిపిన ప్రకారం.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ గ్రామం నర్సారెడ్డి కాలనీలోని 12వ ప్లాటులో గుడిసెలో నివసించే మొగులమ్మ(40) అనే మహిళ గత కొన్నేండ్లుగా ఇక్కడే నివాసముంటూ ఇండ్లల్లో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ గ్రామానికి చెందిన మొగులమ్మ కొన్నేండ్ల కిందట భర్త మృతి చెందడంతో తన పదేళ్ల కుమారుడిని సొంతూరులో ఉంచి నగరంలో కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నది. కాగా, మంగళవారం తెల్లవారుజామున మొగులమ్మ గుడిసెలో విగతజీవిగా కన్పించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అయితే ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఘర్షణలో మొగులమ్మ మెడకు కండువా బిగించి హత్య చేసి ఉండవచ్చని పోలీసుల ప్రాథమిక విచారణలో అనుమానాలను వ్యక్తపర్చుతున్నారు. తెలిసినవారే హత్య చేశారా? లేక మరెవరైనా చేశారా? అనే కోణంలో విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

కాంగ్రెస్, బీజేపీ కార్యాలయాలపై దాడులు

మరోసారి బయట పడ్డ పోలీసు నిఘా వైఫల్యం

సిటీబ్యూరో, జనవరి 7(నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో మరోసారి పోలీసుల నిఘా వైఫల్యం బయటపడింది. కాంగ్రెస్ శ్రేణులు బీజేపీపై దాడి చేయడాన్ని పోలీసులు ముందుగా ఎందుకు గుర్తించలేదనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఆందోళన జరుగుతుందని పోలీసులకు తెలిసినా దాడిని ఆపలేని పరిస్థితిలో ఉండటం గమనార్హం. ఏడాది కాలంగా చాలాసార్లు పోలీసుల నిఘా వైఫల్యం బయటపడింది. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన, అదే క్రమంలో నేడు కాంగ్రెస్, బీజేపీ కార్యాలయాలపై దాడుల విషయంలోనూ పోలీసులు ఫెయిల్ అయ్యారనే విమర్శలు వస్తున్నాయి. కాంగ్రెస్ శ్రేణులు తాము ధర్నా చేస్తామంటూ పోలీసుల నుంచి అనుమతి తీసుకున్నారని, అయితే పోలీసుల కండ్లు కప్పి బీజేపీ కార్యాలయం వద్దకు చేరుకొని దాడి చేశారని పోలీసులు చెబుతున్నారు. ఢిల్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ ఎంపీ, కాంగ్రెస్ అగ్ర నాయకురాలైన ప్రియాంకపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఆందోళన చేస్తామంటూ కాంగ్రెస్ శ్రేణులు పోలీసుల వద్ద అనుమతి అడిగినా ముందు చూపుతో పోలీసులు వ్యవహరించకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీభవన్, బీజేపీ కార్యాలయం నాంపల్లిలో సమీపంలోనే ఉంటాయి. అలాంటిది పోలీసులు కనీసం దాడి జరిగే అవకాశాలను పసిగట్టకపోవడం.. పోలీసుల నిఘా దిగజారిపోవడం ఆందోళన కలిస్తున్నది. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గాంధీ భవన్ ముందే బీజేపీకి వ్యతిరేకంగా శాంతియుత పద్ధతిలో ధర్నా చేసి నిరసన వ్యక్తం చేస్తామని అనుమతి తీసుకున్నారని నగర పోలీసు అదనపు కమిషనర్ విక్రమ్‌సింగ్ మాన్ వెల్లడించారు. అయితే ఊహించని విధంగా యూత్ కాంగ్రెస్ నాయకులు బీజేపీ ప్రధాన కార్యాలయం వైపు వేర్వేరుగా అక్కడకు చేరుకున్నారని తెలిపారు. దాడి చేసిన వారిపై కేసు నమోదు చేశామని వెల్లడించారు.

తాను మరణిస్తూ.. ఐదుగురికి పునర్జన్మ

కేశ అలివేల(ఫైల్)

ఖైరతాబాద్, జనవరి 7: తాను మరణించినా ఐదుగురికి పునర్జన్మ ఇచ్చారు. జీవన్‌దాన్ నోడల్ అధికారి ప్రొఫెసర్ శ్రీభూషణ్ రాజ్ తెలిపిన ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి మండలం వేపూర్‌కు చెందిన కేశ అలివేల(53) మహిళా రైతు. ఈనెల 2వ తేదీన ఇంట్లో ఉండగా, ఒక్కసారిగా అపస్మారక స్థితిలోకి చేరుకొని పడిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించగా, 6వ తేదీన బ్రెయిన్ డెడ్‌కు గురైనట్లు వైద్యులు నిర్ధారించారు. కుటుంబసభ్యులను కలిసిన జీవన్‌దాన్ ప్రతినిధులు అవయవదానం విశిష్టతను వివరించగా, అందుకు అంగీకరించారు. ఆమె శరీరం నుంచి కాలేయం, రెండు మూత్రపిండాలు, కార్నియాలను సేకరించారు. జీవన్‌దాన్ ఆధ్వర్యంలో ఈ ఏడాది ఐదు అవయదానాలు నిర్వహించినట్లు డాక్టర్ శ్రీభూషణ్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-326616

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990.
NT-326937

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 25/01-కర్ణాటక; 18/02-కాశీ; 14/03-ముక్తినాథ్; 04/05-చార్‌ధామ్, 07/05-దో ధామ్, సరస్వతి పుష్కరాలు @ 9676637578, 9908844377.
NT-326634

BUSINESS OFFER

★Wanted Investors for My Client: 1 Lakh to 1 Crore. Contact: A.M.Suree Goud. Legally, Safe, Secure & Dynamic Investment. Advisor, Advocate, Arbitrator & Legal Advisor. 9391665516, 8106826332.
NT-337722

PLOTS & LANDS FOR SALE

★చేవెళ్ల పరిసర ప్రాంతాలలో HMDA, DTCP, GP లేఅవుట్స్ నందు "ఓపెన్ ప్లాట్లు" మరియు "వ్యవసాయ భూములు" అమ్మకానికి కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. Contact: 9000084422, 9848940940.
NT-337725

PLOT FOR SALE

★సాగర్ హైవే ఫేసింగ్ HMDA ఫైనల్ అప్రూవల్స్‌తో ఇబ్రహీంపట్నం గురునానక్ కాలేజీ దగ్గరలో ప్లాట్లు కలవు. బ్యాంక్ లోన్ లభిస్తుంది. 9959875653, 8688385598.
NT-337373

★Bhongiri Yellamma Temple Opp. HMDA Villa Plots & Ghatkesar Two HMDA Villas "Low Cost". Cont: 9121830146, 9154270146.
NT-326617

★Farm Plots for Sale: 3000 Per Sq.Yard, Near 400 Acres Govt. Sez, Kalwakurthy, Srisailam Highway. Ph: 7981200477.
NT-326920

★శ్రీ బాలాజీ రెసిడెన్సీ @ కేశంపేట, షాద్‌నగర్ DTCP & RERA Aprvd. లేఔట్ Plots గజం @ 10,666/- (పండుగ ఆఫర్: నెలకు 20 వేల EMIతో 50 నెలలు). 9949695027.
NT-326927

HMDA PLOTS

★HMDA, RERA అప్రూవ్డ్ ORR Exit No. 10 బండరావిరాల గేటెడ్ వెంచర్‌లో Premium Villa Plots కలవు. ఆ॥ డె॥ స్పాట్ రిజి॥ విత్ బ్యాంక్ లోన్. ఫోన్: 8464919899.
NT-337776

LAND FOR SALE

★మన తెలంగాణలో కొల్లాపూర్-తిరుపతి హైవే మరియు బెంగుళూర్ హైవేలో ఫామ్‌ల్యాండ్ శ్రీగంధం మొక్కలతో, 1/2 ఎకరం భూమి కేవలం 15 లక్షలు మాత్రమే. Ph: 9177619716.
NT-337362

★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గర